సాక్షి
హైదరాబాద్ | శనివారం |
మార్చి | 9 | 2013

# నిర్మాణ రంగంలో వస్తున్న మార్పులు తెలుసుకోవాలి

బంజారాహిల్స్, న్యూస్‌లైన్: నిర్మాణ రంగంలో వచ్చిన విప్లవాత్మకమైన మార్పులను వివరించడం, నూతన టెక్నాలజీని పరిచయం చేయడం, ప్రముఖ సంస్థల నిర్మాణాల ప్రాముఖ్యతను తెలుసుకోవడానికి బంజారాహిల్స్‌లోని తాజ్ డెక్కన్ హోటల్‌లో శుక్రవారం ఓ సదస్సు జరిగింది. ఎల్అండ్‌టీ స్ట్రక్చర్ డిజైనర్ అమిత్‌బార్డే, పెప్స్‌కాన్ ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ పీ.సూర్యప్రకాశ్, క్రెడాయ్ కన్వీనర్ యోగానంద్, ఏసీసీఈ అధ్యక్షుడు బీఎస్‌సీ రావు, కమిటీ సెక్రెటరీ సీపీ ప్రసాద్ తదితరులు పాల్గొని నిర్మాణ రంగానికి సంబంధించిన పలు అంశాలను వివరించారు. ఈ సందర్భంగా పలువురి సందేహాలను నివృత్తి చేశారు.